# ప్రజా చైతన్యంలో కవుల పాత్ర కీలకం



అశ్రుస్వరం కావ్యాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, పాల్గొన్న సినీ నటుడు తనికెళ్ల భరణి

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- పెద్దిరెడ్డి గణేశ్ రచించిన అశ్రుపర్వం కావ్యం ఆవిష్కరణ
- సినీ నటుడు తనికెళ్ల భరణికి అంకితం

బొడ్రాయిబజార్, అక్టోబర్ 27 : ప్రజలను చైతన్య పరుచడంలో కవులు, కళాకారులది కీలక పాత్ర అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ కవి పెద్దరెడ్డి గణేశ్ రచించిన అశ్రుపర్వం కావ్యాన్ని శుక్రవారం స్థానిక బాలాజీగ్రాండ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి ఆవిష్కరించి ప్రముఖ కవి, గేయ రచయిత, సినీ నటుడు తనికెళ్ల భరణికి అంకితమిచ్చి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో కవులు, కళాకారులు, రచయితలు కీలకపాత్ర పోషించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సాహిత్యానికి పెద్దపీట వేస్తూ రచయితలు, కవులు, కళాకారులకు సముచిత స్థానం కల్పిస్తున్నట్లు చెప్పారు. సినీ నటుడు తనికెళ్ల భరణి మాట్లాడుతూ.. సూర్యాపేట జిల్లా ఎంతో చైతన్యవంతమైన ప్రాంతమని, ఈ ప్రాంతం నుంచి ఎంతో మంది విప్లవ కవులు, కళాకారులు తెలంగాణ ఉద్యమంలో తమ ఆటపాటలతో ప్రజలను చైతన్య పరిచినట్లు తెలిపారు. కవి పెద్దిరెడ్డి గణేశ్ కావ్యాన్ని తనకు అంకితమివ్వడం ఆనందంగా ఉన్నదన్నారు. కార్యక్రమంలో సుధాకర్ పీవీసీ అధినేత మీలా మహదేవ్, ప్రముఖ కవి, విమర్శకులు బండారు ప్రసాదమూర్తి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, ఉప్పల ఆనంద్, అప్పం శ్రీనివాస్‌రావు, రవీందర్‌రెడ్డి, న్యాయవాది జె.శశిధర్, మనం వికాస్ వేదిక సభ్యులు డీఎస్వీ శర్మ, గెల్లి అంజన్ ప్రసాద్, చిట్టిపాక వీరయ్య పాల్గొన్నారు.

# ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా బీఆర్ఎస్‌దే గెలుపు

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- మేళ్లచెర్వులో 150మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరిక



గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్, అక్టోబర్ 27 : ఎవరెన్ని జిమ్మికులు చేసినా విజయం తనదేనని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మేళ్లచెర్వు మండల కేంద్రంలోని చెర్వుకట్ట బజారుకు చెందిన 150 మంది కాంగ్రెస్ కార్యకర్తలు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్‌నగర్ నియోజకవర్గం ఏర్పడిన నాటి నుంచి ఎంతో మంది ఎమ్మెల్యేలుగా ఎన్నికైనా అభివృద్ధి నోచుకోలేదన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి తక్కువ సమయంలో 50ఏండ్ల అభివృద్ధి చేశామన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సీసీ రోడ్డు, మౌలిక వసతుల కల్పనకు కృషి చేసినట్లు తెలిపారు. ప్రజలంతా బీఆర్ఎస్ వైపే ఉన్నారని, తాను భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. అభివృద్ధి, సంక్షేమం ఆగకుండా ఉండేందుకు కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ సభ్యులు షేక్ ఇమ్రాన్, పార్టీ ప్రధాన కార్యదర్శి బాల వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అశోక్, షేక్ రషీద్, లాలు, సుల్తాన్, జానీపాష, మదార్, మున్వర్, సాబేరా, గౌసియా, జరీనా, బీబీ, జానీ బేగం, రిజ్వానా పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



కేతేపల్లి : బండపాలెంలో ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న నాయకులు

కేతేపల్లి : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని బండపాలెం గ్రామంలో వివిధ పార్టీల కార్యకర్తలు 50మంది ఆయన సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో విద్యా కమిటీ చైర్మన్ మాతంగి విజయ్, మాతంగి అనితాసైదులు, ఎన్.సుందర్, భాస్కర్, సుధాకర్ ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, జడ్పీటీసీ బొప్పని స్వర్ణలతాసురేశ్, సర్పంచులు జాల వెంకట్‌రెడ్డి, వంగూరి జయమ్మ, గోలి మంజులావేణుమాధవరెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మునుగోడులో మరోమారు గులాబీ జెండా ఎగురవేద్దాం



బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులతో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి
- బీజేపీ, సీపీఎం నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 27 : మునుగోడులో మరోమారు గులాబీ జెండా ఎగిరేందుకు కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కోరారు. మండలంలోని గుజ్జ, సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన బీజేపీ, సీపీఎం కార్యకర్తలు 20మంది ఎమ్మెల్యే సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య, గ్రామ శాఖల అధ్యక్షులు లారీ భిక్షం, గంగదేవి సత్తయ్య, నాయకులు బొడ్డుపల్లి గాలయ్య, ఎడ్ల సత్తయ్య, జక్కిడి యాదిరెడ్డి, బాకరం వెంకటేశం, రాసాల వెంకటేశం, చిలువేరు కృష్ణయ్య, దూసరి వెంకటేశం, ఉష, రాచకొండ రాజు, ఏర్పుల సైదులు, పగిళ్ల శ్రీకాంత్, ఏనుగుల చిరంజీవి పాల్గొన్నారు.



కాంగ్రెస్, బీజేపీ నాయకులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎంపీ లింగయ్యయాదవ్


# మంత్రి జగదీశ్‌రెడ్డి వెంటే సూర్యాపేట ప్రజలు

- ఈ ఎన్నికలో విపక్షాలకు డిపాజిట్లు గల్లంతు
- ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్
- పెన్‌పహాడ్ నుంచి 100మంది బీఆర్ఎస్‌లో చేరిక

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 27 : సూర్యాపేటను అన్ని విధాలా అభివృద్ధి చేసిన మంత్రి జగదీశ్‌రెడ్డి వెంటే సూర్యాపేట ప్రజలు ఉన్నారని ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం ఆయన సమక్షంలో పెన్‌పహాడ్ మండలం నుంచి కాంగ్రెస్, బీజేపీకి చెందిన సుమారు 100మంది బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ పోరాడి సాధించిన తెలంగాణ రాష్ట్రంలో పదేండ్ల పాలనలోనే జరిగిన అభివృద్ధిని ప్రజలంతా ఆనందంగా ఆస్వాదిస్తున్నారన్నారు. నిరంతర అభివృద్ధి పాలన బీఆర్ఎస్‌తోనే సాధ్యమని ప్రజలంతా నమ్ముతున్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీలు ఇస్తున్న నెరవేర్చలేని హామీలను ప్రజలు నమ్మడం లేదన్నారు. అందుకే ఈ ఎన్నికలో విపక్షాలకు డిపాజిట్లు గల్లంతవడం ఖాయమన్నారు. ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా ఈ ఎన్నికలో బీఆర్ఎస్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. అద్భుతమైన ప్రజాదరణతో ఇప్పటికే ముచ్చటగా మూడోసారి అధికారం చేపట్టి సీఎంగా కేసీఆర్, మంత్రిగా జగదీశ్ రెడ్డిలు హ్యాట్రిక్ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారిలో పొదిల వెంకట రాంనర్సయ్య, దుర్గారావు, లక్ష్మీనారాయణ, తోట కృష్ణ, తోట అశోక్, పొదిల సుదర్శన్, పొదిల కొండల్, శ్రీను, ప్రవీణ్, ప్రేమ్, శ్రీనివాస్, వెంకటదుర్గ ఉన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, నాయకులు తూముల ఇంద్రసేనారావు, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, నెమ్మాది కృష్ణ పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు నచ్చి బీఆర్ఎస్‌లో చేరికలు

- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు
- యాద్గార్‌పల్లి కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక



మిర్యాలగూడ రూరల్ : యాద్గార్‌పల్లిలో కాంగ్రెస్ నాయకులకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 27 : రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు 100మంది ప్రగతి యాత్ర సందర్భంగా ఎమ్మెల్యే భాస్కర్‌రావు సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు నచ్చి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో తడకమళ్ల పీఏసీఎస్ చైర్మన్ పాదురు సంజీవరెడ్డి, సర్పంచ్ దుండిగాల యాదమ్మాశ్రీనివాస్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చిమట ఆంజనేయులు, బీఆర్ఎస్ నాయకులు కొండేటి రవి, కొండేటి నాగేందర్, యార శ్రీనివాస్, ఎడ్ల వెంకటేశ్వర్లు, షేక్ సుబానీ, పల్లపు నాగరాజు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం



శాలిగౌరారం : గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

- ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

శాలిగౌరారం, అక్టోబర్ 27 : బీఆర్ఎస్ పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మండలంలోని బైరవునిబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్ ఈదులకంటి రేణుకాజానయ్యతో పాటు మరో 10కుటుంబాల వారు ఎమ్మెల్యే సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి ముచ్చటగా మూడోసారి కేసీఆర్‌ను సీఎంను చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అయితగోని వెంకన్నగౌడ్, మాజీ అధ్యక్షుడు కట్టా వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ కొత్త శంకర్‌రెడ్డి, ఏమిరెడ్డి నర్సిరెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఈదులకంటి యాదయ్య, దండ నర్సిరెడ్డి, యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.